# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం.**


## క్రమ"శిక్ష"ణ

**- ఆర్.ఉదయభాస్కర్**

'ట్రింగ్...ట్రింగ్..' అంటూ వచ్చిన కాలింగ్‌బెల్ చప్పుడుతో టీవీ చూస్తున్న సుజాత ఈ లోకంలోకి వచ్చిపడింది. 'సాయంత్రం నాలుగు గంటలు కావస్తోంది. ఈ టైంలో ఎవరొచ్చి ఉంటారబ్బా!' అనుకుంటూ .తలుపు తెరిచింది. బరువైన స్కూలు బ్యాగ్‌ను మోసుకుంటూ లోపలికి వచ్చి కూర్చుంది రోజీ అలసటగా.

"ఏంటే ఈ రోజు ఇంత తొందరగా వచ్చేశావు'' అంది సుజాత తలుపు గడియపెడుతూ. ఎనిమిదిగంటలు కానిదే ఇల్లు చేరని పిల్ల ఈ రోజు తొందరగా రావడంతో ఆశ్చర్యంగా





రోజీ కాస్త దూరంలో ఉన్న ఇంగ్లీషుమీడియం స్కూల్లో మూడవ తరగతి చదువుతోంది. పొద్దున ఆరింటికల్లా లేచి పాలు త్రాగి ఏడుగంటలకల్లా రిక్షాలో స్కూలుకెళుతుంది. సాయంత్రం నాలుగు గంటల దాకా స్కూలు, ఆ తరువాత మళ్లీ అక్కడే ట్యూషన్ ఏడు గంటల వరకూ. ఇల్లు చేరేసరికి ఎనిమిది గంటలు అవుతుంది. అలాంటిది ఈ రోజు ఇంత త్వరగా రావడం తల్లికి కాస్త ఆశ్చర్యం కలిగించింది.

"మా ట్యూషన్ టీచరుకు ఒంట్లో బాగోలేదట. అందుకనే ఈ రోజు ట్యూషన్ లేదు'' అంటూ బూట్లు విప్పదీసి తల్లి ఒడిలో చేరింది.

"మమ్మీ ఆకలేస్తోంది ఏదైనా పెట్టమ్మా'' అంది.

"లోపల డబ్బాలో స్వీటు ఉంది తెచ్చుకొని తిను'' అంటూ మళ్లీ టీవీ సీరియల్ చూడటంలో మునిగిపోయింది సుజాత. రోజీ చిన్నబుచ్చుకుంది. ఆ మాత్రం తనకు తెలియక కాదు. కాని తల్లి తినిపిస్తే తింటూ ఆ రోజు స్కూల్లోని విషయాలు చెప్పాలని ఆ చిన్నపిల్ల కోరిక. కానీ తల్లికి తీరిక ఎక్కడిది. ఎప్పుడూ ఆ టీవీ సీరియల్స్ చూడటంతోనే సరిపోతోంది. ఇక తనతో మాట్లాడే తీరిక ఎక్కడిది.

రోజూ తను ఇంటికొచ్చేసరికి టీవీ చూస్తూ కూర్చుంటుంది తల్లి. తండ్రి సుబ్బారావు కూడా అటూఇటూగా ఎనిమిది గంటలకు ఇల్లు చేరతాడు. రాగానే స్నానం చేశాక ముగ్గురూ కలసి భోజనం చేస్తారు. చేస్తున్నంత సేపు తండ్రి తన ఆఫీసు కబుర్లు చెబుతుంటాడు. ఒక్కొక్కసారి భోజనం చేస్తూనే క్రికెట్ మ్యాచ్ చూస్తుంటాడు. రోజీకి ఈ పద్ధతి ఏమాత్రం నచ్చలేదు.

తనతో తల్లిదండ్రులు చాలా తక్కువగా మాట్లాడతారు. ఏమైనా మాట్లాడినా తన చదువు సంగతి,



## ఇవ్వకండి

రిపేరుకొచ్చిన ఫ్యాన్‌ను చూసి మెకానిక్ ''ఫ్యాను ఇతరులకివ్వకండి. పాడయిపోతుంది.''

''అదన్నమాట అసలు విషయం. ఎందుకు పాడయిందా అని ఆలోచిస్తున్నా. ఇది మా ప్రక్కింటి వాళ్లదిలే'' చెప్పాడు సుబ్బారావు.

**-డి.విజయశ్రీ** (విజయవాడ)

## తిరగను


''ఎండలో తిరగకురా నల్లబడిపోతావ్'' కసిరాడు తండ్రి గుమ్మంలో నిల్చుని.

''నాన్నా! మీరు చిన్నప్పుడు ఎండలో బాగా తిరిగేవారా?'' అడిగాడు కొడుకు ఇంట్లోకి వస్తూ.

''లేదురా. ఎందుకలా అడుగుతున్నావ్?''

''మరి మీరు నల్లగా వున్నారుగా. అందుకని...''

**-వి.అంజన్‌కుమార్** (పోచంపల్లి)



రాబోయే పరీక్షల గురించి, తగ్గిన మార్కుల గురించి, ర్యాంకు గురించి మాత్రమే తనతో మాట్లాడే అంశాలు. అంతకంటే ఇంక ఏ విషయాలు లేవా? ఆ చిన్నారి మనసుకు చాలాసార్లు దిగులు కలుగుతుంది. తన ఫ్రెండ్ నీలిమా వాళ్ల మమ్మీ ఇప్పటికి వెన్నెల్లో కూర్చుని తనకి గోరుముద్దలు తినిపిస్తుందట. వాళ్ల నాన్న పడుకొనేటప్పుడు రోజుకొక కథ చెప్తాడుట.

దానికి ట్యూషన్ లేదు. సాయంత్రం నాలుగు గంటలకల్లా ఇంటికెళ్లిపోతుంది. వాళ్ల అమ్మ రోజూ దగ్గరలోని పార్కుకు తీసుకువెళుతుంది. రోజూ నీలిమను కొంచెం సేపు చదివిస్తుంది అదీ స్కూలు కెళ్లినప్పుడే. నీలిమ కూడా టీవీలో తనకిష్టమైన కార్టూన్ షో కాసేపు చూస్తుందిట. రోజూ నీలిమ వాళ్లింట్లో కబుర్లు చెబుతుంటే రోజీ చిన్నారి మనస్సు మరింత చిన్నబోతుంది.

తనింట్లో తనకు ఆ స్వేచ్ఛ, సుఖం లేదు. స్కూలు, తరువాత ట్యూషన్ అయి ఇంటికి వెళ్లేసరికి అలసిపోతుంది. పడుకొనేలోగా కాసేపు తల్లిదండ్రులతో కలసి మాట్లాడాలని ఉన్నా వాళ్లు ఒప్పుకోరు. సీరియల్‌నో, క్రికెట్ మ్యాచ్ చూడటంలోనో బిజీగా ఉంటారు. ఏమైనా మాట్లాడబోతే "కాసేపు పుస్తకాలు తీసి చదువుకోవచ్చుగా? సోది ఆపి" అంటూ విసుక్కుంటారు. దాంతో ఆ పిల్ల మనసు గాయపడుతుంది.

మౌనంగా వెళ్లి పడుకోవడం అలవాటు చేసుకుంది రోజీ. తనకిష్టమైన కార్టూన్ షో ఎప్పుడూ పెట్టుకోనివ్వరు. ఎప్పుడో చూస్తే "ఇలాంటివి చూస్తే ఇక చదువు సాగినట్లే" అంటూ ఛానల్ మార్చేస్తుంది సుజాత.

ఆ రోజు కాస్త త్వరగా రావడంతో కాసేపు టీవీ చూడాలనుకుంది రోజీ. మెల్లగా తల్లి దగ్గరకు చేరింది.

"కాసేపు కార్టూన్ షో చూస్తాను మమ్మీ" అంది కాస్త బెదురుగానే.

అంతే రపీమని రోజీ వీపుపై దెబ్బలేసింది సుజాత!

"అదే వద్దన్నాను. ఈ టీవీలు చూడబట్టే నీకు చదువు రాకుండా పోతోంది. ఎప్పుడూ అదే ధ్యాస. పోయి చదువుకో" అంది పిల్లను బెదిరిస్తూ.

బిక్కచచ్చిపోయింది రోజీ. వెంటనే రోషం వచ్చింది. "రోజూ ప్రైవేట్‌లో చదువుకుంటున్నాగా. ఈ రోజు సెలవని టీవీ చూస్తానన్నాను. రోజూ నేనెక్కడ చూస్తాను!" అంది కాస్త ఏడుపు గొంతుతో. "అయినా నాకు అన్నిట్లో నైన్టీ పర్సెంట్ వస్తున్నాయి. ఎప్పుడూ చదువురాదని అంటావేంటి" అంది కాస్త ధైర్యం కూడదీసుకొని.

ఈసారి మరింత పెద్ద దెబ్బపడింది రోజీవీపు మీద. "ఏంటీ ఎదిరించి మాట్లాడటం నేర్చుకున్నావు. నీ మార్కులు బాగుంటే ఫస్ట్ ర్యాంక్ రావట్లేదే. ఎప్పుడూ సెకండ్ ర్యాంకే వచ్చేది. పైగా పొగరుబోతుతనం నేర్చావు. రానీ ఇవ్వాళ నాన్నకు చెప్పి నీ సంగతి తేలుస్తాను. పో అవతలకు" అంటూ రోజీని ఒక్క తోపు తోసింది.

ఆ తోపుకు రోజీ వెళ్లి గది మూల ఉన్న బట్టల మూటపై పడింది. ఆ పిల్ల కళ్లవెంట కన్నీరు ధారలుగా కారుతోంది.

"వెధవ పిల్ల, వెధవ వేషాలు" అంటూ సణుగుతూనే ఉంది సుజాత. అయితే టీవీ చూడటం మానలేదు.

రోజీ అలాగే పడుకొని ఉంది. తండ్రి వచ్చాక పలకరిస్తే లేవాలని ఆ చిన్న హృదయం తండ్రి రాకకై ఎదురు చూసింది. సుజాత మాత్రం తిరిగి పిల్ల వంక చూడనైనా చూడలేదు. ఇంటి పనులు, వంట పనులు చేస్తూ కూడా తిరిగి టీవీ చూడడం దినచర్యలో భాగమే ఆమెకి.

రాత్రి ఎనిమిది గంటలకు వచ్చాడు సుబ్బారావు. రాగానే గదిలో మూల పడుకున్న రోజీని చూసి ఆశ్చర్యపోయాడు.


"రోజీ ఒంట్లో బాగోలేదా అమ్మా" అంటూ దగ్గరకు తీసుకున్నాడు పిల్లను. ఒక్కసారిగా బావురుమంది రోజీ. తండ్రిని కరుచుకుపోయింది. పిల్లకు ఏమైందో అర్థం కాలేదు సుబ్బారావుకు. మంచినీళ్ల గ్లాసుతో వచ్చింది సుజాత.

"ఇవ్వాళ మీ కూతురు నా మీద అలిగిందిలెండి. కాసేపు చదువుకోవే అన్నందుకు పొగరుబోతుతనంగా మాట్లాడుతోంది" అంటూ జరిగిన విషయం ఒకటికి రెండు మాటలు చేసి చెప్పింది సుజాత. నిజమేనా అన్నట్లుగా చూశాడు సుబ్బారావు కూతుర్ని.

"డాడీ ఈ రోజు ప్రైవేట్ సెలవని తొందరగా స్కూలు నుంచి వచ్చాను. కాసేపు కార్టూన్ షో చూస్తానంటే మమ్మీ కొట్టింది" ఇంకేదో చెప్పబోతోంది.

ఛెళ్లుమని పడింది సుబ్బారావు అరచేతి దెబ్బ. రోజీ బుగ్గపై ఎర్రగా ఐదువేళ్ల అచ్చులు పడ్డాయి. రోజీ వెళ్లి గది మూలగా పడింది. సుబ్బారావు కళ్లు ఎర్రబడ్డాయి కోపంతో.

"వేలకు వేలు ఫీజులు కట్టి నిన్ను చదివిస్తుంటే చదువుమాని టీవీ చూస్తానంటావా. పైగా చదువు



కోమంటే ఎదిరించి మాట్లాడతావా. ప్రైవేట్ లేకపోతే ఆ టైమ్‌లో ఇంట్లోనే చదువుకోవాలి. అంతేగానీ టీవీ చూస్తానంటావా? ఇలా చేస్తే వచ్చే ఏడాది హాస్టల్‌లో వేస్తా. జాగ్రత్త. ఒళ్లు దగ్గరుంచుకొని చదువు'' కోపంతో ఊగిపోతున్నాడు. అతని కోపం చూసి సుజాత కూడా భయపడింది. అసలు భోజనానికి కూడా రోజీని పిలవలేదు సుబ్బారావు, సుజాత భోజనం చేసి కాస్సేపు టీవీ చూసి పడుకున్నారు. రోజీ మాత్రం అలాగే ముడుచుకుని పడుకుంది. గదిలో ఉన్న టీవీ పెద్ద భూతంలాగా కనపడింది. 'రెండేళ్ల క్రితం టీవీ కొన్నప్పటి నుంచి మమ్మీ డాడీ ఇలా మారిపోయారు. అంత క్రితం తనని ఎంతో ముద్దు చేసేవారు' అనుకుంది రోజీ. చాలా సేపటికి నిద్రపట్టింది రోజీకి.

'ట్రింగ్, ట్రింగ్' కాలింగ్‌బెల్ మోతతో దిగ్గున మెలకువ వచ్చింది సుబ్బారావుకి. టైమ్ అయిదున్నర కావస్తోంది. బహుశా పాలవాడనుకుంటాను. సుజాతను నిద్రలేపి వచ్చిందెవరో చూడమని మళ్లీ పడకేశాడు సుబ్బారావు. తలుపుతీసిన సుజాత అత్తగారిని, మామగారిని చూసి ఆశ్చర్యపడుతూ "రండి రండి'' అంటూ వాళ్ల లగేజీని అందుకుంది.

"ఏమ్మా కులాసానా సుబ్బిగాడు ఇంకా లేవలేదా'' అంటూ లోపలికొచ్చి పడక్కుర్చీలో మేను వాల్చాడు రామారావు.

"లేస్తున్నారు మామయ్యగారు'' అంది సుజాత.

ఇంతలోనే తల్లిదండ్రుల మాటలు విని లేచి వచ్చాడు సుబ్బారావు. "అమ్మా, నాన్న కులాసానా. నాకు ఫోను చేస్తే స్టేషన్‌కు వచ్చేవాడిని కదా'' అంటూ తల్లితండ్రులను పలకరించాడు.

"ఏం లేదురా అనుకోకుండా మన పక్కింటి రమణగారితో తిరుపతి వెళ్లాల్సి వచ్చింది. సరే దైవ దర్శనం చేసుకొని ఎలాగూ దగ్గరకు వచ్చాం కదా అని చూసిపోదామని వచ్చాం'' అన్నారు రామారావుగారు. జానకమ్మ కాళ్లు కడుక్కుని వచ్చి కూర్చుంది.

"సుజాతా! మా ముద్దుల మనుమరాలు రోజీ ఏదమ్మా!'' అంది చూపులతో వెతుకుతూ.

అప్పటికి కానీ గుర్తుకురాలేదు సుబ్బారావు, సుజాతలకు పిల్ల సంగతి.

"ఇంకా లేచినట్లు లేదు అత్తయ్యగారు ముందర మీరు మొహాలు కడుక్కుంటే కాఫీ తాగుతూ మాట్లాడుకోవచ్చు'' అంది సుజాత.

సుబ్బారావు మెల్లగా రోజీని ఎత్తుకొని మంచం పైన పడుకోబెడుతూ ఉలిక్కిపడ్డాడు. పిల్ల శరీరం కాలిపోతోంది. జ్వరం బాగా ఉన్నట్టుంది. దుప్పటీ కప్పి మెల్లగా సుజాతతో చెప్పాడు. కంగారు పడింది సుజాత. అత్త మామలు వచ్చినప్పుడే రావాలా ఈ జ్వరం. పిల్లకు జ్వరం అంటే అత్తగారు తనపై విరుచుకుపడటం ఖాయం. అందుకే మౌనంగా ఉండిపోయింది.

"ఇంక పిల్లను లేపమ్మా, ఎంతసేపు ఆ మొద్దు నిద్ర'' అంటూ జానకమ్మ మెల్లగా మంచం మీదున్న రోజీ దగ్గరకు వచ్చి "చిన్నా లేమ్మా, తాతయ్య, బామ్మలు వచ్చారు'' అంటూ చిన్న ముద్దు పెట్టుకుంది. అంతే పిల్ల ఒళ్లు కాలిపోతున్న విషయం గ్రహించింది.

"సుబ్బి పిల్లకు జ్వరం వచ్చినట్టుందిరా'' కంగారుగా అంది.

రామారావుగారు ఒక్క ఉదుటున లేచి రోజీ చేతిని పట్టుకొని చూశారు. "జ్వరం బాగా ఉన్నదిరా అబ్బాయి వెంటనే హాస్పిటల్‌కు తీసుకెళ్లు'' కంగారుగా అన్నారు ఆయన.

"రాత్రి లేదు నాన్నా. పొద్దున్నించే ఉన్నట్లుంది. మెల్లగా తగ్గుతుందిలే'' అన్నాడు సుబ్బారావు కాస్త భయంగానే. తండ్రి అంటే ఈ రోజుకీ భయమే.

"ఏంట్రా తగ్గేది. వెంటనే హాస్పిటల్‌కు తీసుకెళ్లు'' అంటూ జానకమ్మ రోజీని ఒళ్లో తీసుకుంది. మెల్లగా పిల్ల ముంగురులు సరిచేస్తుంటే కనపడ్డాయి రోజీ బుగ్గమీద వాతలు తేలిన ఐదువేళ్ల అచ్చులు. విషయం అర్థమయ్యింది జానకమ్మకు. అదే సమయంలో రామారావుగారు కూడా ఆ కందిన లేత బుగ్గను చూసి జరిగిన విషయం గ్రహించారు.

"ఏంట్రా పిల్లను కొట్టావా?'' రామారావుగారి మాటలలోని కరుకుదనానికి సుబ్బారావు కొంచెం కంగారుపడ్డాడు.

"ఏం లేదు నాన్నా, కాస్త అల్లరి ఎక్కువైంది. మరీ క్రమశిక్షణ తగ్గిపోయింది. ఎంతసేపూ టీవీ చూడాలనే యావ తప్పితే చదువుమీద ధ్యాస లేదు. కాస్త చిన్న దెబ్బ పడిందిలే'' అన్నాడు నసుగుతూ.

"పిల్లల్ని కొడితే క్రమశిక్షణ, చదువు వస్తాయా. అయినా అదేం బి.ఎ.లు, ఎమ్మేలు చదువుతోందా. మూడోక్లాసుకే అంత క్రమశిక్షణ తప్పిందా'' అన్నారు రామారావుగారు. "పిల్ల ఇంట్లో ఉండేది ఎప్పుడు, అల్లరి చేసిందెప్పుడు. టీవీ చూడాలని పేచీ పెట్టిందెప్పుడు?'' రామారావుగారి కరుకుకంఠానికి సుబ్బారావు దగ్గర సమాధానం లేదు.

ఇక తప్పదన్నట్లు నోరు విప్పింది సుజాత.


"ఈ రోజుల్లో



## 'పప్పుల' పై పొరలో 'పోషకాలు'

బాదం పప్పులోని పై పొరలో ఉండే ఫ్లావనాయిడ్స్‌కి క్యాన్సర్ వాధితో పోరాడగల శక్తి ఉందని తేలింది. ఈ ఫ్లావనాయిడ్స్ పప్పు పై పొరలో 90 శాతం వరకు ఉంటాయి. అతిపల్చని గోధుమ రంగు పొరను సాధారణంగా అందరూ బాదంపప్పును నీటిలో నానబెట్టి తొలగిస్తూ ఉంటారు. వాల్‌నట్స్, వేరుశెనగ పప్పుల పైపొరలో కూడా ఇలాంటి ఫ్లావనాయిడ్స్ ఉంటాయి. కాబట్టి ఈ పప్పులను పొరతీయకుండా నేరుగా ఆహార పదార్థాలలో ఉపయోగించి క్యాన్సర్ వ్యాధి బారిన పడకుండా శరీరానికి రక్షణ కల్పించుకోవచ్చు.

-కవిత







## నీకిది తగునా?

మంచి రొమాంటిక్ సన్నివేశాల్లో అందర్నీ కవ్వించే టాబూని అర్ధనగ్న దుస్తుల్లో చూడలేం అంటున్నారు ఆమె అభిమానులు. తాజాగా టాబూ నటించిన హవా చిత్రం ఆమెకి సంతృప్తినిచ్చినా ఆమె ఇమేజ్‌ని పాడుచేసిందంటున్నారు. తాము ఆరాధించే హీరోయిన్‌ని ఇలా చూడాల్సి వస్తుందని అభిమానులు ఊహించి ఉండరు. ఊహకందని విధంగా ఆఫర్ల కోసం ఇలా భరి తెగించడం ఏమీ బాగా లేదంటున్నారు. హవాలో ఆమె వ్యాంప్ పాత్రలాంటిది చేసిందని విమర్శిస్తున్నారు. బాలీవుడ్‌లో ప్రవేశం కోసం చాలామంది అనుసరిస్తున్న పద్ధతినే టాబూ అనుసరించడం ఏమీ బాగాలేదంటున్నారు. హవాతో పోయిన ఇమేజ్‌ని గౌతమ్ ఘోష్ కొత్త చిత్రం 'అబర్ అరణ్య'తో తిరిగి వస్తుందేమో ఎదురుచూద్దాం.

ఎంత కష్టపడి చదివినా చాలటం లేదండీ. పోటీ మరీ ఎక్కువ అయిపోయింది. చిన్నప్పటి నుంచే బాగా చదివితేనే పెద్దయ్యాక ఉద్యోగాలు వచ్చేవి. ఇప్పుడే చదువు, క్రమశిక్షణ తగ్గితే ఇంక పెరిగాక అసలు మాట వినరు'' అంది.

కోడలి వంక సాలోచనగా చూశారు రామారావుగారు. అప్పటివరకు మౌనంగా ఉన్న జానకమ్మ నోరు తెరిచింది.

"క్రమశిక్షణ అంటే ఏమిటమ్మా? రోజంతా స్కూళ్లు, ప్రైవేట్లు అని పసివాళ్లను వేధించటమా? ఒక ఆట, పాట లేకుండా బాల్యమంతా నరకం చవి చూడటమేనా క్రమశిక్షణ అంటే. అది క్రమశిక్షణ అనటం కన్నా 'శిక్ష' అనటం నయం. పెద్ద ఉద్యోగాలు అంటే ఏమిటి? మనకు కనీసపు అవసరాలు తీర్చి మనశ్శాంతి అందించే ఉద్యోగమే పెద్ద ఉద్యోగం. పిల్లలపై పెద్ద ఆశలతో డాక్టర్లు, ఇంజనీర్లు కావాలని వారిపై మోయలేని ఆంక్షలు పెట్టడం, క్రమశిక్షణ పేరుతో వారి బాల్యాన్ని నరకం చేయడం వలన వారు వయసుకు తగ్గట్టు ఎదగకుండా నిరోధిస్తున్నది పెద్దలే'' కాసేపు మౌనం రాజ్యం ఏలింది.

సుబ్బారావు, సుజాతలు చిన్నబుచ్చుకున్నారు. చిన్న విషయాన్ని ఇంత పెద్దగా చెయ్యటం సుజాతకు నచ్చలేదు. కానీ ఏమీ అనలేదు మరి.

రామారావుసర్దుకొని "సరే ముందు పిల్లను ఆసుపత్రికి తీసుకెళ్లండి'' అన్నారు. ఈ మాటలలో రోజీ లేచింది. బామ్మను కరుచుకొని పడుకుంది. ఏమి జరుగుతోందో తెలియకపోయినా మమ్మీ డాడీలను తాత, బామ్మలు తిడుతున్నారని తెలిసింది. కానీ ఆ తరువాత ఆ కోపంతో మళ్లీ కొడతారనే భయం కూడా వేసింది.

సుబ్బారావు బట్టలు వేసుకొని రోజీని ఆసుపత్రికి తీసుకెళ్లాడు. రామారావు దంపతులు స్నానపానాదులు కానిచ్చి కాస్త నడుం వాల్చారు. కొద్ది సేపటికి సుబ్బారావు పిల్లను తీసుకొచ్చి పడుకోబెట్టాడు. పిల్ల జ్వరం అలానే ఉన్నది. రోజీని అలా చూశాక సుజాత తల్లి హృదయం తల్లడిల్లింది. 'నిజమే నేమో! తామిద్దరం అలా ప్రవర్తించి ఉండకపోవాల్సింది' అనుకొంది. ఎంతైనా తల్లి ప్రాణం కదా.

జానకమ్మ రోజీ ప్రక్కన కూర్చుని మందు తాగిస్తోంది. "నే తాగిస్తాలే అత్తయ్యగారూ'' అంది సుజాత. ఆమె మనసు కాస్త పశ్చాత్తాపం చెందుతోంది.

ఇంతలో రోజీ మెల్లగా కదులుతోంది. "అమ్మా, నేను టీవీ చూడనమ్మా చూడను'' అంటూ కలవరిస్తోంది. సుజాత దుఃఖం కట్టలు తెంచుకుంది. ఒక్కసారిగా పిల్లను గుండెలకు హత్తుకుంది.

తండ్రీ, కొడుకులు కూడా మంచం పక్కనే కూర్చున్నారు. జానకమ్మ, సుజాత తల నిమురుతూ "పిచ్చి పిల్ల. పిల్లలను దండించటం తప్పు కాదమ్మా. కానీ క్రమశిక్షణ పేరుతో నరకాన్ని చూపించకూడదు'' అంటూ ఓదార్చింది. సుబ్బారావు కూడా పశ్చాత్తాప పడుతున్నట్లుగా తలదించుక్కూర్చున్నాడు.

రామారావుగారు గొంతు సవరించుకుంటూ "చూడమ్మా సుజాత! సుబ్బిగాడిని మేము ఎప్పుడూ కొట్టి ఎరుగం. వాడు స్కూలు, కాలేజీలలో ఎంతో అల్లరి చిల్లరగా తిరిగినా మాటలతో మంచి దారిలోకి తేవడానికి ప్రయత్నించాం మే తప్పితే ఏనాడు చెయ్యి చేసుకుంది లేదు. అది తప్పు కూడా. పిల్లలను క్రమశిక్షణలో పెట్టేముందర, పెద్దలుగా మనమెంత క్రమశిక్షణగా ఉన్నామో గ్రహించాలి. వారికి చదువుతోపాటు వినోదం కూడా అందజేయాలి'' అన్నారు.

జానకమ్మగారు అందుకుంటూ "పిల్లలు టీవీ చూడటం తప్పుకాదు. ఎంతో కొంత వినోదాన్నిచ్చే టీవీని చూడొద్దనటం తప్పు. వాళ్లను చూడొద్దని మనం చేస్తున్న పనేంటి. రోజంతా టీవీ చూస్తూ అర్థం లేని విలువలు కోల్పోయే సీరియల్స్ చూస్తూ మనం మన కుటుంబసభ్యుల మధ్య దూరాన్ని పెంచుకుంటున్నాము. పిల్లలు తల్లితండ్రులతో ఎంతో దగ్గరగా ఉండాలని, వారి మాటలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరుకుంటారు. ప్రేమా, అభిమానాలను ఆశిస్తారు. టీవీ పేరుతో పెద్దలు క్రమశిక్షణ తప్పుతూ పిల్లలను క్రమశిక్షణలో పెట్టాలనుకోవడం ఎంత వరకు న్యాయం? నేటి ఆధునిక కాలంలో పిల్లలు క్రమశిక్షణా రాహిత్యం పెద్దల దగ్గర నేర్చుకుంటున్నదే. పెద్దలు తమలోని తప్పులు సవరించుకొని ఆదర్శంగా ఉంటే పిల్లలు క్రమశిక్షణగా ఉంటారు. మేము చెప్పిన దాంట్లో తప్పు ఏమైనా ఉంటే చెప్పండి'' అంది.

సుజాత, సుబ్బారావు మొహాలలో పశ్చాత్తాపం స్పష్టంగా చూశారు రామారావు దంపతులు. మర్నాడు కేబుల్ కనెక్షన్ తీయించేసిన సుబ్బారావు వంక రామారావు దంపతులు, సుజాత అభినందనగా చూశారు. రోజీ ముఖం ఆనందంతో వెలిగిపోయింది.

★

